RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 299 పేజీలు : 6 వెల: రూ : 2 మంగళవారం , 19 - మార్చి 2024

## జగిత్యాల వేదికగా ప్రధాని మోదీ విజయ సంకల్ప సభ



లోకసభ ఎన్నికలకు నగారా మోగింది.. మే 13న తెలంగాణలో లోక్ సభ పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో తెలంగాణలోని 17 సీట్లలో గెలుపే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ పావులు కదుపుతోంది. తెలంగాణ డబుల్ డిజిట్ సీట్లలో గెలుపే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రంగంలోకి దిగారు. ఇప్పటికే ఆదిలాబాద్, మల్కాజ్‌గిరి, నాగర్‌కర్నూలు వేదికగా లోక్‌సభ ఎన్నికలకు సమరశంఖం పూరించిన ప్రధాని మోదీ.. తాజాగా జగిత్యాల వేదికగా జరిగిన బీజేపీ విజయసంకల్ప సభలో ప్రసంగించారు. నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లిలో పోటీచేస్తున్న బీజేపీ ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సారి 400 సీట్లు గ్యారెంటి అంటూ పేర్కొన్న మోదీ.. తెలంగాణలో రోజురోజుకు బీజేపీ ఆదరణ పెరుగుతుందని పేర్కొన్నారు. కాగా, కరీంనగర్, నిజామాబాద్ సిట్టింగ్ స్థానాలను కైవసం చేసుకునేలా జగిత్యాల వేదికగా బీజేపీ విజయసంకల్ప సభను ప్లాన్ చేసింది. జగిత్యాల జిల్లాను పూర్వ కరీంనగర్ జిల్లా నుంచి విభజించారు. ఈ జిల్లా చుట్టూ నిజామాబాద్, నిర్మల్, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలు ఉన్నాయి. దీంతో ఈ సారి రెండు సిట్టింగ్ స్థానాలతోపాటు.. మరో స్థానం పెద్దపల్లి ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకునేలా జగిత్యాల జిల్లా కేంద్రంలో సభను నిర్వహించారు. కరీంనగర్‌లో బండి సంజయ్, నిజామాబాద్‌లో ధర్మపురి అర్వింద్ మళ్లీ ఎంపీ అభ్యర్థులుగా పోటీచేస్తుండగా.. పెద్దపల్లిలో ఎంపీ అభ్యర్థిగా గోమాస శ్రీనివాస్ బరిలో ఉన్నారు.

## గవర్నర్ పదవికి తమిళిసై రాజీనామా..



హైదరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ : గవర్నర్ పదవికి తమిళిసై సౌందరరాజన్ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు పంపించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి కూడా రాజీనామా చేశారు. కాగా, లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడు నుంచి పోటీ చేస్తారని తెలుస్తున్నది. చెన్నై సెంట్రల్ లేదా తూత్తుకూడి నుంచి బీజేపీ టికెట్ ఇవ్వనున్నట్లు సమాచారం. 2014 నుంచి 2019, సెప్టెంబర్ వరకు తమిళనాడు బీజేపీ అధ్యక్షురాలిగా పనిచేసిన విషయం తెలిసిందే. అయితే గతకొంత కాలంగా తమిళిసై ప్రత్యక్ష రాజకీయాల్లో వస్తున్నారని ప్రచారం జరుగుతున్నది.2019 సెప్టెంబర్ 8న తెలంగాణకు గవర్నర్‌గా తమిళిసై నియమితులయ్యారు. దీంతో ఈ పదవిని నిర్వహించిన తొలి మహిళగా నిలిచారు. ఆతర్వాత పుదుచ్చేరి ఇంచార్జ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్యతలు చేపట్టారు. కాగా, తమిళిసై సౌందర రాజన్ 20 ఏళ్లకు పైగా రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. బీజేపీలో ఆమె క్రియాశీలకంగా పనిచేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో దక్షిణ చెన్నై పార్లమెంట్ స్థానం నుంచి ఆమె పోటీ చేసి ఓడిపోయారు. 2011లో వెలచ్చేరి, 2016లో విరుగంపాక్కం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేశారు.

## హైలైట్స్

### తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి పరీక్షలు ప్రారంభం..



#### ఎగ్జాం సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు

హైదరాబాద్, మార్చి 18: తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి పరీక్షలు సోమవారం (మార్చి 18) ఉదయం 9.30 గంటలకు ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 3,473 కేంద్రాల్లో పరీక్షలు మొదలయ్యాయి. మొత్తం 6,23,092 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరిలో 1,02,528 మంది గతంలో పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు మళ్లీ పరీక్ష ఫీజు చెల్లించి పరీక్షలకు హాజరు కానున్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షా సమయంగా అధికారులు నిర్దేశించారు. రాష్ట్రంలో సమస్యాత్మక పరీక్షా కేంద్రాలుగా గుర్తించిన 130 సెంటర్లలో సీసీ టీవీ కెమెరాల నిఘాను ఏర్పాటు చేశారు. మాల్ ప్రాక్టీస్‌ను నిరోధించేందుకు క్యూఆర్ కోడ్‌లు ముద్రించిన ప్రశ్నపత్రాలను విద్యార్థులకు అందించారు. ప్రస్తుతం విద్యార్థులంతా పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు రాస్తున్నారు. ఇక తెలంగాణలోనూ పదోతరగతి పరీక్షలు ఈ రోజు ఉదయం 9.30 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 2 వరకు ఈ పరీక్షలు కొనసాగనున్నాయి. ఈసారి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తామని అధికారులు తెలపడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. దీంతో అధికారులు 9.35 నిమిషాల వరకు విద్యార్థులను ఆయా పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 2,676 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు జరుగుతున్నాయి. దాదాపు 5.05 లక్షల మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల్లో హాల్ టికెట్లు చూపించిన విద్యార్థులకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం కల్పిస్తోంది.



## రష్యా అధ్యక్షుడిగా మరోసారి ఎన్నికైన పుతిన్‌కు ప్రధాని మోదీ శుభాకాంక్షలు



రష్యా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించి మరోసారి ఆ దేశ అధ్యక్ష పీఠాన్ని దక్కించుకున్న వ్లాదిమిర్ పుతిన్ కు ప్రధాని నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడం కోసం భవిష్యత్తులో మీతో కలిసి పనిచేయడం కోసం ఎదురుచూస్తున్నానని మోదీ పేర్కొన్నారు. ఈ మేరకు మోదీ తన అధికారిక ఎక్స్ (%శ%) ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. 'రష్యన్ ఫెడరేషన్‌కు అధ్యక్షుడిగా మళ్లీ ఎన్నికైన వ్లాదిమిర్ పుతిన్‌కు శుభాకాంక్షలు. భారత్-రష్యా దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడం కోసం పుతిన్‌తో కలిసి పనిచేయాడానికి నేను ఎదురుచూస్తున్నా' అని ప్రధాని తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. కాగా, తాజాగా జరిగిన రష్యా అధ్యక్ష ఎన్నికల్లో పుతిన్ ఘన విజయం సాధించారు. దాదాపు 88 శాతం ఓట్లతో ఆయన గెలుపొందారు. దాంతో ఆయన ఐదోసారి దేశాధ్యక్ష పదవిని చేపట్టబోతున్నారు. మార్చి 15న ప్రారంభమైన రష్యా అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ప్రక్రియ మూడు రోజుల పాటు కొనసాగి 17న ముగిసింది. ఇప్పటికే 1999 నుంచి రష్యా అధ్యక్షుడిగా కొనసాగుతున్న పుతిన్.. తాజా విజయంతో మరో ఆరేండ్లపాటు ఆ పదవిలో ఉ ఒడనున్నారు. దాంతో రష్యాకు ఎక్కువ కాలం అధ్యక్షుడిగా పనిచేసిన జోసెఫ్ స్టాలిన్ రికార్డును అధిగమించనున్నారు. రష్యా అధ్యక్ష పదవి కోసం మొత్తం నలుగురు పోటీపడ్డారు. పుతిన్‌కు ప్రధాన ప్రత్యర్థి అలెక్సీ నావల్ని పోలింగ్‌కు కొన్ని రోజుల ముందు అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు.

## బీఆర్ఎస్‌లో చేరిన ఆర్ఎస్పీ..

### గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన కేసీఆర్



హైదరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ : విశ్రాంత ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గులాబీ గూటికి చేరారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో ఆర్ఎస్పీ కారెక్కారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆర్ఎస్పీతో పాటు బీఎస్పీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మద్దతుదారులు, అభిమానులు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, బాల్క సుమన్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 27 నుంచి వైఎస్ జగన్ ఎన్నికల ప్రచారం..!

### 'మేమంతా సిద్ధం' పేరుతో బస్సు యాత్ర..!!



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి అధికారం చేజిక్కించుకునే దిశగా అధికార వైఎస్సార్ పార్టీ అడుగులు వేస్తోంది. ఇప్పటికే సిద్ధం పేరుతో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్న ఆ పార్టీ అధినేత, ఏపీ సీఎం వైఎస్ జగన్ బస్సు యాత్ర చేపట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. దీంతో ఈ నెల 27 నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాలని జగన్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మేమంతా సిద్ధం పేరుతో ఇడుపులపాయ నుంచి ఇచ్చాపురం వరకు 20 రోజుల పాటు బస్సు యాత్ర కొనసాగేలా ఏర్పాట్లు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఏపీలోని అన్ని పార్లమెంట్ నియోజకవర్గాలు కవరయ్యేలా ఈ యాత్ర కొనసాగనుంది. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రతి రోజూ భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. మొత్తం 21 బహిరంగ సభలు నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ నిర్ణయించినట్లు సమాచారం.ఏపీలోని 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఏప్రిల్ 25వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. 26న నామినేషన్లను పరిశీలించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ ఏప్రిల్ 29. మే 13న ఎన్నికలు నిర్వహించి, జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ పొట్టి శ్రీరాములు విగ్రహాల ఆవిష్కరణ



(వాస్తవ తెలంగాణ ) పెడన:అమరజీవి పొట్టి శ్రీరాములు 123వపుర స్కరించుకుని పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి ప్రార్థన మందిరం నందు అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు కొల్లిపర శ్రీనివాసరావు ఏర్పాటుచేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని పెడన మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త ఫణిభూషణరావు ప్రారంభించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సన్నిధి నాగ సాయి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాలు కమిటీ చైర్మన్ మామిడి వెంకట వరప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధీ, శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సన్నిధినాథ సాయి మాట్లాడుతూ ఆర్యవైశ్యులతో పాటు ప్రజలందరూ గర్వించదగ్గ నేతలు గాంధీ, శ్రీరాములని అన్నారు. పెడన మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త ఫణిభూషణరావు మాట్లాడుతూ భారతదేశ ప్రజల స్వేచ్ఛ స్వతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహాత్మా గాంధీ ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోసం ఆత్మ బలిదానం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాల కమిటీ చైర్మన్ మామిడి వెంకట వరప్రసాద్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ పొట్టి శ్రీరాములు ఆశయాలు నేటితరం అందరికీ ఆదర్శం కావాలన్నారు. ఈ సందర్భంగా గాంధీ, శ్రీరాములు విగ్రహాల దాత కొల్లిపర శ్రీనివాసరావును కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం, మండల ఆర్యవైశ్య సంఘం, పట్టణ ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి సేవాదళ్, వాసవి క్లబ్ తదితర స్వచ్ఛంద సేవ సంస్థ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ సలహాదారులు ఇమ్మడి నాగపోతరావు కార్యనిర్వాహక అధ్యక్షులు ఆత్మకూరు సురేష్ కుమార్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా ఉపాధ్యక్షులు చిట్టూరి పశుపతినాథ్ బాబు, జల్లూరి రాంబాబు ఉత్సవ కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ కార్యదర్శి సమయమంత్రి కుమార్ కార్యవర్గ సభ్యులు వేముల రమేష్, ఐవి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి,ఎస్ టి,మైనారిటీల అభివృద్ధి చంద్రన్న తో నే సాధ్యం



**జనసేన బిజెపి టిడిపి టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సొంగ. రోషన్.**

చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ : రాష్ట్రంలో ఉన్న ఎస్సి, ఎస్ టి , మైనారిటీల సంక్షేమానికి పాటు పడేది చంద్రబాబు నాయుడు అని చింతలపూడి నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి సొంగ.రోషన్ కుమార్ అన్నారు.సోమవారం పట్టాయగూడెం లో జే. వినోద్, ఎస్.కె గఫూర్, తాళ్లూరి. రాజారావు అను నాయకులు వారి అనుచరులతో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సంధర్భంగా రోషన్,సీనియర్ టీడీపీ నాయకుడు ముత్తారెడ్డి లు టీడీపీ కండువా కప్పి ఆహ్వానం పలికారు.వైసీపీ ప్రభుత్వం లో ఎస్ సి ఎస్ టి మైనారిటీల కు ఒరిగిందేమీ లేదు అనీ,కేవలం వారిని ఓటు బ్యాంకు గా వాడు కోవడమే వైఎస్ జగన్ పని అని అన్నారు.చంద్రబాబు హయాంలో నే వారి అభివృద్ధి జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు గోరు. మూచ్చు గోపాల యాదవ్ , సురనినే.గోపి, సత్యంబాబు,నాయన బాబు,మాజీ మార్కెట్ చైర్మన్ కోనేరు. సుబ్బారావు, కోటగిరి. వేణు,సర్పంచ్ వెంకటేశ్వరరావు,
తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా సతీష్ బాబు



**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన అమరాపు సతీష్ బాబు**

గూడూరు , వాస్తవ తెలంగాణ : కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా అమరాపు సతీష్ బాబును నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ సాకే శంకర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం సతీష్ బాబు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర స్థాయి పదవిని పొందేందుకు సహకరించిన ఏఐసీసీ అధ్యక్షురాలు వైఎస్. షర్మిలారెడ్డికి, ఏపీ ఎస్సీ సెల్ చైర్మన్ సాకే శంకర్, ఉపాధ్యక్షులు కొరివి విజయ్ కుమార్, ప్రత్యేక ఆహ్వానితులు గిడుగు రుద్రరాజు, ఏఐసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ ఏఐసీసీ నాయకుడు కొప్పోలు రాజు, స్థానిక నాయకులు వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

# వి ఎస్ యూ ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ స్పెషల్ క్యాంపు.



నెల్లూరు, వాస్తవ తెలంగాణ : కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో ఏడు రోజుల పాటు స్పెషల్ క్యాంపు నిర్వహిస్తామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే.విద్యా ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మొదటి రోజు ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి.విజయ్ ఆనంద్ కుమార్ గారు విచ్చేసి స్పెషల్ క్యాంపును ప్రారంభించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదులు బయట నేర్చుకోవలసినది ఎంతో ఉందని దానికి ఎన్ ఎస్ ఎస్ ఒక మంచి ప్లాట్ ఫామ్ అని అన్నారు. ఎన్ఎస్ఎస్ ద్వారా సామాజిక కార్యక్రమాలలో పాల్గొని పొందటమే కాకుండా వ్యక్తిత్వ వికాసం కూడా మెరుగుపరుచుకోవడానికి సహాయపడుతుందన్నారు. విద్యార్థులందరూ కమ్యూనిటీ డెవలప్మెంట్ సంబంధించిన వివిధ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని దేశాభివృద్ధిలో తమ వంతు పాత్రను పోషించాలని పిలుపునిచ్చారు.తనంతరం మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించడంలో కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ పూనారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త డాక్టర్ ఉదయ శంకర్ అల్లం, ప్రోగ్రాం అధికారి డాక్టర్ కే.విద్యా ప్రభాకర్,డాక్టర్ ఏ. ప్రవీణ్ కుమార్, డాక్టర్ యు.అనిల్ కుమార్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ లో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి





**-కాలనీ వాసులతో కలిసి డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్**

హబ్సిగూడ, మార్చి 18 ( వాస్తవ తెలంగాణ ):హబ్సిగూడ లోని ప్రభుత్వ స్థలాన్ని కొందరు కబ్జా చేస్తున్నారని పరిరక్షించాలని కోరుతూ హబ్సిగూడ కార్పొరేటర్ కక్కినేని చేతన హరీష్ ఆధ్వర్యంలో కాలనీవాసులతో కలిసి ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మాట్లాడుతూ సీట్ నెంబర్ 8 ఎస్ ఆర్ అపార్ట్మెంట్ వెనుక భాగంలో ఉన్నా ప్రభుత్వ స్థలాన్ని కొందరు కబ్జాదారులు కబ్జా చేస్తున్నారని పరీక్షించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే కాలనీ వాసులతో కలిసి డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు ఆమె వెల్లడించారు. కబ్జాకు పాల్పడిన వారిపై సీరియస్ యాక్షన్ తీసుకోమని డిప్యూటీ కమీషనర్ ను కోరినట్లు పేర్కొన్నారు. డీసీ ఆంజనేయులు ఈ విషయంలో సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి , సెక్రటరీ కీర్తన్, బిజెపి సీనియర్ నాయకులు సుమన్ రావు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి కి వినతి పత్రం అందచేసిన ప్రిన్సిపల్ సునీతా



**ఉప్పల్, మార్చి 18( వాస్తవ తెలంగాణ ):** ఉప్పల్ ప్రభుత్వ పా-ఠశాలలో నాలుగు రూమ్స్ లలో 300 మంది డిగ్రీ విద్యార్థులతో కళాశాల నడుపుతున్నామని , గత ప్రభుత్వం లోనే డిగ్రీ కళాశాల మంజూరు స్థలం లేకపోవటం తో పెండింగ్ లో ఉందని,కొత్తగా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ప్రిన్సిపల్ సునీత వినతిపత్రం అందచేశారు. ఉప్పల్ భాగాయత్ లో 6 ఎకరాల ప్రభుత్వ స్థలం తో పాటుగా బిల్డింగ్ నిర్మాణం చెప్పట్టాలని ఎమ్మెల్యే నువ్వు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతం లో ఇచ్చిన హామీ ప్రకారంగా ఉప్పల్ లో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని,మంజూరైన కళాశాలకు విద్య శాఖ మంత్రి తో మాట్లాడి త్వరలోనే కాళాశాల నిర్మాణం జరిగేలా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ తిరుపతి, ప్రిన్సిపల్ డాక్టర్ సునీత, హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్,బిఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు , సూరం శంకర్ ,సాలార్ తదితరులు పాల్గోన్నారు.

# కిసాన్ మార్ట్ సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, మార్చి 18( వాస్తవ తెలంగాణ ):** ఉప్పల్ లోని ఆదర్శనగర్ కాలనీలో కిసాన్ మార్ట్ సూపర్ మార్కెట్ ను పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఆదర్శనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు. కార్యక్రమంలో మార్ట్ యజమాని మను చారి ,లింగంపల్లి రామకృష్ణ ,సల్ల ప్రభాకర్ రెడ్డి సుంకు శేఖర్ రెడ్డి ,సుధాకర్ రెడ్డి ,మోహన్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ ఆత్మీయ సమ్మేళనం



సూర్యాపేట టౌన్, సోమవారం18( వాస్తవ తెలంగాణ న్యూస్ ) : స్థానిక 5 వ వార్డు సూర్యాపేట పట్టణ%శీ%, శాంతినగర్ బేతెస్థ మినిస్ట్రీస్ క్యాంపస్ నందు సూర్యాపేట పట్టణ మరియు నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ మరియు జిల్లా పాస్టర్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ముఖ్య ప్రసంగికులు పాస్టర్ సి. హెచ్. డేవిడ్ బాపట్ల యేసు క్రీస్తు ప్రేమ, క్షమాపణ గూర్చి దైవ సేవకులను పురికొల్పినారు.దైవజనులు అందరు కలిసి జిల్లా అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ కరుణ శ్రీ లను ఘనంగా సత్కరించారు. సూర్యాపేట పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రేవ.ఇంజమూరి గాబ్రియేల్ ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ మరియు నియోజకవర్గ జిల్లా పాస్టర్ నాయకులు శుభములు తెలిపారు ఈ కార్యక్రమములో రెవ.డాక్టర్ జాన్ మార్క్, రెవ డాక్టర్ అజర్య, జే. డేవిడ్ నాయక్, పాస్టర్ ఇరుగు సంసోన్, డేవిడ్ బొందుగుల హైదరాబాద్,రెవ రెమిడాల రూబెన్, డాక్టర్ జి శంతయ్య,బి.ప్రశాంత్, డి.లాకు నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు జలగం జెమ్స్, జోయల్, చివ్వేంల అధ్యక్షులు గుగులోత్ బాలాజీ నాయక్, రెవ.పంది మార్క్, జి బాబురావు,రూరల్ అధ్యక్షులు ఎల్క ప్రభాకర్, బొక్క ఏలీయా రాజు, ఎర్రుపల క్రిస్టోఫర్, బి.జాన్ పాల్,దారావత్ శాంసన్ నాయక్ , శాగ జాకబ్ తదితరులు

## 10వ తరగతి విద్యార్థులకు "ఆల్ ది బెస్ట్" కాకర్ల సురేష్



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : విద్యార్థి జీవితంలో అత్యంత ముఖ్య ఘట్టమైన 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కూటమి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ 'ఆల్ ది బెస్ట్' చెప్పారు. నేడు సోమవారం నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి పరీక్షలను ఎలాంటి ఒత్తిడి, ఆందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని, ఉన్నత చదవులకు తొలిమెట్టు అయిన 10వ తరగతి పరీక్షల కోసం ఇప్పటి వరకు కష్టపడి చదివిన విద్యార్థులు విజయ లక్ష్యాలకు బంగారు బాటలు వేసుకోవాలని ప్రజానేత కాకర్ల సురేష్ గారు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు పోలీసుల కవాతు



ఉదయగిరి మార్చి 17 వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయిధబలాగాలతో కలసి ఉదయగిరి సర్కిల్ పరిధిలోని గ్రామాలలో పోలీసులు కవాతు నిర్వహించామని ఉదయగిరి సీఐ గిరిబాబు తెలిపారు. సార్వత్ర ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయిధబలాగాలతో కలిసి సర్కిల్ పరిధిలోని ఉదయగిరి ఎస్సై ఇంద్రసేనారెడ్డి, పోలీసు సిబ్బంది ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు ఎలాంటి అల్లర్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా శాంతి భద్రతలను కాపాడ్డానికి కేంద్ర సాయుధ బలగాలు (సశస్త్ర సీమాబల్) పోలీసులతో కవాతు నిర్వహించమన్నారు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఉదయగిరి సర్కిల్ పరిధిలోని ప్రజలకు ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా నిర్భయంగా వినియోగించుకునేందుకు పోలీసుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఆయన తెలిపారు

## పరీక్ష కేంద్రం వద్ద 144సెక్షన్ అమలు సిఐ వేల్పుల గిరిబాబు

ఉదయగిరి మార్చి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :నేటి నుండీ 10వ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్న సందర్భం లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రం వద్ద 144సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వేల్పుల గిరిబాబు తెలిపారు. ఆదివారం స్థానిక పోలిస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీతారాంపురం , ఉదయగిరి దుత్తలూరు, వరికుంటపాడు మండలాల పరిధిలో పరీక్షా కేంద్రం వద్ద 144సెక్షన్ అమలులో ఉన్నందున విద్యార్థుల తల్లదండ్రులు పరీక్షా కేంద్రానికి 100మీటర్ల దూరం లో ఉండాలి, పరీక్ష నడుస్తున్న సమంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఎవరూ ఎలాంటి అల్లర్లు సృష్టించారాదని నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో పరీక్షలు రాసి కన్నవారికి, గురువులకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు.ఎలక్షన్ కోడ్ దృష్టి లో ఉంచుకొని సర్కిల్ పరిధిలోని ప్రజలు ఆరు బయట మద్యం సేవించకూడదని, మద్యం సేవించి వాహనాల నడుపరాదని,వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెలిమెంట్ ధరించాలని, ఆర్ సీ, లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పక కలిగి ఉండాలని



ప్రజలకు సూచించారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాల ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఉదయగిరి సర్కిల్ పరిధిలోని ప్రజలు శాంతి భద్రత విషయంలో ప్రీతీ ఒక్కరూ సహకరించాలని,శాంతి భద్రతకు ఎవరు భంగం కలిగించినా చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సిఐ వేల్పుల గిరిబాబు తెలిపారు.

## రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్సీపీ ప్రభంజనం ఖాయం : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

**ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాం**

**సంక్షేమాభివృద్ధి అందించిన జగనన్న వెంటే ప్రజలు**

**పాడేరు, బీవీకండ్రిక, సీవీకండ్రిక, చిత్తలూరులో విజయీభవయాత్ర**

**చేజర్ల (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :** రాష్ట్ర ప్రజలందరికి సంక్షేమాన్ని, అభివృద్ధిని అందచేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెంట నడిచేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారుని, రాష్ట్రంలో జనమందరి మద్దతుతో వైఎస్సార్సీపీ మళ్లీ ప్రభంజనం సృష్టిస్తుందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్యే మేకపాటివిక్రమ్ రెడ్డి నిర్వహిస్తున్న విజయీభవయాత్ర సోమవారం చేజర్ల మండలం పాడేరు, బీవీకండ్రిక, సీవీకండ్రిక, చిత్తలూరు గ్రామాల్లో నిర్వహించారు. ఆయా గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. విజయీభవయాత్రలో సాగిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల సంక్షేమాన్నిప్రజలకు వివరిస్తూ గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, ప్రజలు తమ దృష్టికి తెచ్చిన అభివృద్ధి పనులను వివరించేందుకు విజయీభవయాత్రను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.పాడేరు గ్రామంలో జరిగిన విజయీభవయాత్రలో ఎమ్మెల్యే మేకపాటి మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో డీబీటీ, నాన్ డీబీటీ పథకాల కింద రూ.8.97 కోట్ల వరకు ప్రజలకు అందచేయడం జరిగిందని వివరించారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.13.7 లక్షలు అభివృద్ధి పనులకు



మరమ్మతులు, ముస్లీం శ్మశానవాటిక ప్రహరీగోడ ఏర్పాటుతో పాటు సిమెంటు, గ్రావెల్ రోడ్డు, సైడు కాలువల నిర్మాణాలన్నింటిని పూర్తి చేస్తామని హామి ఇస్తున్నామని పేర్కొన్నారు. అదే విధంగా చిత్తలూరు పంచాయతీలో సంక్షేమాభివృద్ధికి రూ.8.76 కోట్లు అందచేయడం జరిగిందని వివరించారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.40 లక్షలు అందచేశామని, నియోజకవర్గంలోనే అత్యధికంగా చిత్తలూరులో రెవెన్యూ సమస్యలను పరిష్కరించడం జరిగిందని వివరించారు. గ్రామంలో 358 మంది రైతులకు సంబంధించి సుమారు 878 ఎకరాల్లో భూ సమస్యలను పరిష్కరించడం జరిగిందని వివరించారు. ఈ గ్రామస్తులు కోరిన మేరు చెన్నకేశవస్వామి ఆలయ పునరుద్దరణ కోసం నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు.ఐదేళ్ల





అందచేశామని, 159 మంది రైతుల భూసమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. 16 బోర్లు ఏర్పాటుకు రూ.28 లక్షలు అందచేయడం జరిగిందని అన్నారు. జగనన్న లే అవుట్లకు రూ.25 లక్షలు, స్వంతస్థలం కలిగిన వారికి రూ.34.8 లక్షలు అ,దచేయడం జరిగిందని అన్నారు. పాడేరులో నూతన దేవాలయం ఏర్పాటుకు రూ.10లక్షలు మంజూరు చేశామని అన్నారు.వచ్చే ఐదేళ్ల కాలంలో గ్రామస్తుల కోరిన మేరకు అవసరమైన మౌళిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందచేస్తామని అన్నారు. పాడేరు వాగు పైప్ కల్వర్టు నిర్మాణం, బోడిపాడు-పాడేరు తారురోడ్డు నిర్మాణం, చెరువు కట్ట

కాలంలో సంక్షేమ అభివృద్ధిని అందించిన జగనన్న ప్రజలందరి ఆకాంక్షలను నెరవేర్చారని అన్నారు. కోట్లాది రూపాయలు సంక్షేమాన్ని అందించి ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేశారని, గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత అభివృద్ధితో మార్పులు మనం కళ్ళారా చూస్తున్నామని అన్నారు. ప్రజలందరి సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించేందుకు ప్రతి ఒక్కరూ సిద్దంగా ఉండాలని, మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి 175కు 175స్థానాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు విజయం సాధించే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

## వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న చెంచల బాబు

**వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ని కలిసిన జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ చెంచల బాబు**



ఉదయగిరి మార్చి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ని జెడ్పీ మాజీ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచల బాబు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం నెల్లూరులోని విపిఆర్ నివాసానికి చేరుకున్న ఆయన ప్రశాంత్ రెడ్డికి పుష్ప గుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. కొవ్వూరు శాసనసభ్యురాలిగా పోటీ చేస్తున్న ప్రశాంత్ రెడ్డికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇరువురు నేతలు పలు రాజకీయ అంశాలపై చర్చించుకున్నారు. అదేవిధంగా నెల్లూరు టిడిపిపార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి జిల్లా వ్యాప్తంగాతెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆశీస్సులు నిండుగా ఉన్నాయి అంటూ ధీమా వ్యక్తం చేశారు.

## ఉదయగిరిలో 10 పరీక్షలు ప్రారంభం



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరిలోని మండల కేంద్రమైన ఉదయగిరిలోని ప్రభుత్వ పలు ప్రైవేట్ పాఠశాలలు గడ్డం వారి పల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్షలు రాస్తున్నారు పట్నంలో పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉండడంతో కేంద్రం నుంచి 100 మీటర్ల వరకు ఆంక్షలు విధించారు పరీక్షలు జరిగే సమయంలో జిరాక్స్ షాపులు మూసివేయాలని పోలీసులు ఆదేశించారు



## మేకపాటి ప్రచార రథం ఇదే

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :వైసిపి ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రచార రథం సిద్ధమైంది దుత్తలూరు మండలం వెంకటం పేట ఆంజనేయ స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా సోషల్ మీడియా కన్వీనర్ చుండి చైతన్య రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో తిరుగుతూ వైసిపి పథకాలను ప్రజలకు వివరిస్తామని చెప్పారు

## ఉదయగిరి టౌన్ లో ప్రతి గడపగడపకు తిరగాలని సమావేశం

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరిలోని ఆనకట్ట ట్యాంక్ బండ్ వద్దా వైఎస్ఆర్సిపి నాయకులు సోమవారం సమావేశమయ్యారు ఎంపీపీ మూలే పద్మజ వినయ్ రెడ్డి మండల కన్వీనర్ సీఎం ఓబుల్ రెడ్డి ఉదయగిరి సర్పంచ్ ఎస్ దాని వర్ఫ్ బోర్డ్ డైరెక్టర్ గడియాల్సి ఎస్దాని మూలే సుబ్బారెడ్డి ఉదయగిరి ఉపసర్పంచ్ ముత్తుజా హుస్సేన్ ఎంపీటీసీ తిరుపతయ్య శ్రీనివాసులు ఎండి రియాజ్ తదితరులుఏర్పాటుచేసిన సమావేశం త్వరలో ఉదయగిరి టౌన్ లో ప్రతి గడపకి వెళ్లి ప్రచారం కార్యక్రమం త్వరలో ప్రారంభించాలని నిర్ణయించారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులుపాల్గొన్నారు



## 10వ తరగతి విద్యార్థులకు "ఆల్ ది బెస్ట్

**ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి**

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :విద్యార్థి జీవితంలో అత్యంత ముఖ్యమైన 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి ఆల్ ది బెస్ట్ చెప్పారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి పరీక్షలను ఎలాంటి ఒత్తిడి, ఆందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయాలని, ఉన్నత చదవులకు తొలిమెట్టు అయిన 10వ తరగతి పరీక్షల కోసం ఇప్పటి వరకు కష్టించి చదివిన విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలన్నారు.



## ఆర్థిక సహాయం అందజేసిన బొల్లినేని



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి అరుంధతి పాలెం ఎస్సీ కాలనీకి చెందిన కందుల మరియమ్మ అనారోగ్య కారణంగా మరణించింది తదుపరి కార్యక్రమానికి ఆర్థిక స్తోమత లేనందున ఈ విషయం తెలుసుకున్న టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లినేని వెంకట రామారావు స్థానిక టిడిపి నాయకుల ద్వారా ఆమె కుమారుడు ఏసుదాస్ కు ఆర్థిక సహాయం ఆదివారము అందించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు నల్లి పోగు రాజా నల్లిపోగు నరసింహులు బొజ్జ నరసింహులు మురళి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయి రెడ్డిని సన్మానించిన గంగవరపు శ్రీనివాసులు నాయుడు

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): నెల్లూరులోని మేకపాటి స్వగృహానికి ఆదివారం రాజ్యసభ సభ్యులు మరియు నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి విచ్చేసారు వారికీ ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి సాదర స్వాగతం పలికారు శాలువాతో సత్కారించారు.వైసీపీ ప్రభుత్వం ఆత్మకూరు నియోజకవర్గానికి రెండవసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా విక్రమ్ రెడ్డి ని ప్రకటించడంతో విజయ సాయి రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మేకపాటి.విక్రమ్ రెడ్డి నివాసంలో,వారి ఆధ్వర్యంలో,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు లోకసభ సభ్యులుగా పోటీ చేయుచున్న వేణుంభాక.విజయసాయి రెడ్డి ని మర్రిపాడు వైసీపీ మండల మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనువాసులు నాయుడు ,చుంచులూరు వైసీపీ నాయకులు సుబ్రహ్మణ్యం వైస్సార్సీపీ సేవాదళ్ జిల్లా జాయింట్ సెక్రటరీ చంద్ర.నారాయణ స్వామి,మర్యాద



పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో నంద వరం వైసీపీ నాయకులు ఒంటెద్దు. కృష్ణారెడ్డి,వైస్సార్సీపీ సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ పొంగూరు.సుధాకర్ తదితరులు ఉన్నారు.

# పరీక్ష కేంద్రాలను సందర్శించిన సంగారెడ్డి కలెక్టర్, ఎస్పీ రూపేస్.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: పదవ తరగతి పరీక్ష కేంద్రాలను సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ రూపేష్ జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా పద్ధతుల ఏర్పాట్లను అలాగే పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థులకు ఉండవలసిన త్రాగునీరు సదుపాయాలను అత్యవసర మెడికల్ సేవలను పర్యవేక్షించారు. అనంతరం పదవ తరగతి పరీక్షలు నిర్వహణ గైడెన్స్ పాటించాలని విద్యార్థులు ప్రశాంతంగా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలన్నారు . అధికారులు అవసరమైన వసతులన్నీ చూసుకోవాలని కలెక్టర్ సూచించారు.



# సంగారెడ్డి ఉపాధి హామీ బాకాలను చెల్లించాలి

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :ఉపాధి హామీ బకాయిలను ఎనిమిది వారాల ఉపాధి బకాయిలను వెంటనే చెల్లించాలని జిల్లా కార్యదర్శి నరసింహులు డిమాండ్ చేశారు. సంగారెడ్డి మండలం కొత్తలాపూర్ లో సోమవారం పర్యటించి ఉ పాధి హామీ కార్మికులతో మాట్లాడారు వేసవిలో ఉపాధి హామీ కూలీలకు టెంట్లు పనిముట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలు చెల్లించుకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఉ పాధి పనులు పనిలేని కూలీలకు ఉపాధి హామీ పేరిట ఉన్నత అధికారులు 8 9 వారాల నుంచి బకాయిలను చెల్లించకుండా ఉంటే వాళ్లు ఏమి తినాలని ఆయనను అడిగారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ కార్మికులు నాయకులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి జిల్లా: కార్మికులకు కనీస వేతనం రూ. 28,223 ఇవ్వాలని సిఐటియు డిమాండ్.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :నిత్యవసర సరుకులు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు నెలకు రూ. 28,223 రూపాయల వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు మల్లేశం డిమాండ్ చేశారు. సంగారెడ్డి లోని సుందరయ్య భవన్లో సోమవారం కరపత్రాలను ఆవిష్కరించారు. 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ ప్రకారం పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వాలని అన్నారు సంగారెడ్డి చుట్టూ ఉన్న పలు ఫ్యాక్టరీలలో కార్మికులకు కనీస వేతనం కూడా ఇవ్వలేకపోతున్నారని పలు ఫ్యాక్టరీల కార్మికులు వివరించారని జిల్లా అధ్యక్షుడు మల్లేశం తెలిపారు. ఇందుకు అనుగుణంగా కనీస వేతనం కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కోశాధికారి రాజయ్య, నాయకులు బాబురావు, ప్రసన్న పాల్గొన్నారు.



# ముగిసిన మొర్మూర్ కొమురన్న జాతర ముప్పై వేల మంది దర్శించుకున్న భక్తులు-జాతర నిర్వాహకులు గోపు ఐలయ్య యాదవ్

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు )అంతర్గాం మండలం మొర్మూర్ గ్రామంలో మొర్మూర్ కొమురన్న మల్లిఖార్జున స్వామి కళ్యాణోత్సవం రెండు రోజులు అంగరంగ వైభవంగా జరిగాయి.నిర్వాహకులు గోపు ఐలయ్య యాదవ్ మాట్లాడుతు,కోరికలు తీర్చే కొంగు బంగారం అయినా మొర్మూర్ కొమురన్న మల్లిఖార్జున స్వామి కళ్యాణోత్సవం రెండు రోజులు ఘనంగా జరిగాయనీ,సుమార్ ముప్పై వేల మంది దర్శించుకున్నారని, కోరిన కోరికలు నెరవేర్చినందుకు భక్తులు అగ్నిగుండాల్లో నడిచి భక్తిని చాటుకున్నారు. ఆనంతరం భక్తులకు అన్నదాన కార్యాక్రమం నిర్వహించారు. జాతరల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసి ఘనంగా జాతర



ముగించుకున్నామన్నారు.

# స్వసక్తి సంఘాల మహిళలు ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ అర్హులైన వారందరికీ అందేలా కృషి చేయాలి




**నలభై రెండవ డివిజన్ కార్పొరేటర్ బాల రాజ్ కుమార్**

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు )సోమవారం రోజు స్థానిక 42 వ డివిజన్ పరిధిలోని మీరు భవన్ లో తిరుమలవాడ సమైక్య సంఘాల మీటింగ్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 42 వ డివిజన్ కార్పొరేటర్ పాల్గొని స్వసక్తి సమైక్య సంఘాలు ప్రభుత్వ పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ ల పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా ఇంటింటికి చేరవేయాలి అదేవిధంగా లబ్ధిదారులు అర్హులై కూడా పొందలేకపోతే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఎమ్మెల్యే ద్వారా ప్రతి ఒక్కరు కూడా ఆ యొక్క పథకాలను అందే విధంగా మన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతంలో కృషి చేయాలని కోరారు అదేవిధంగా మన రాష్ట్ర ప్రభుత్వం స్వశక్తి సంఘాలకు అనేక రకాల నూతన పథకాలను ప్రవేశపెట్టిందని ఈ సందర్భంగా తెలియడం జరిగింది అనంతరం తిరుమల వాడ సమైక్య నూతన అధ్యక్షురాలుగా హేమలత గౌడ్ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ కార్పొరేటర్ ధరణి స్వరూప ఆర్పి. శ్రీకాళ రూప సభ్యులు కల్పన రమ్య స్వప్న రాజేశ్వరి జ్యోతి సౌజన్య మంజుల శారద మీనాక్షి అంజలి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చొరవ చూపిన పోలీసులు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా కంది మండలం చౌరస్తా పరిధిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సోమవారం పోలీసులు చొరవ తీసుకున్నారు. ప్రతిరోజు ట్రాఫిక్ జామ్ కావడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు తెలిపారు. అక్కడ ఫ్యాక్టరీలకు వెళ్లే దారి మరియు గీతం కాలేజీకి వెళ్లే దారి ఒకటి కావడంతో ప్రతిరోజు ట్రాఫిక్ జామ్ కావడంతో ఇటు పక్కన ప్రభుత్వ పాఠశాల ఉండడంతో వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. ఎస్ఐ అజముద్దీన్, లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల వద్ద యూటర్న్ ఏర్పాటుచేసించారు పోలీసుల చెరువుతో చూపడంతో వానదారులు సోమవారం వర్షం వ్యక్తం చేశారు.

# అధిక వడ్డీ ఆశతో డబ్బులు ఇవ్వడం కానీ తీసుకోవడం కానీ చేయకూడదు.

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ : రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలంలోని మహాలింగాపురం గ్రామంలో ఆన్లైన్ మోసాలు అధిక వడ్డీకి డబ్బులు ఇచ్చే వారి గురించి మరియు తీసుకునే వారి గురించి అవగాహన సదస్సు నిర్వహించిన శంకర్పల్లి సిఐ హబీబుల్లాఖాన్ ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శంకర్పల్లి మండలంలోని కొన్ని గ్రామాలలో కొందరు వ్యక్తులు అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చి తీసుకున్న వారిని ఇబ్బందికి గురి చేస్తున్నారని డబ్బులు సమయానికి కట్టని సమయంలో వారి వద్ద నుండి వారి యొక్క వాహనాలను ఇతర వస్తువులను కానీ తీసుకొని వెళ్తున్నారని మా దృష్టికి రావడం జరిగింది. అయితే ఎవరైనా అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చిన వారు ఇవ్వని స్థితిలో డబ్బులు తీసుకున్న వారిని ఇబ్బందులకు గురి చేసినట్లయితే అది కూడా చట్టారిత నేరమే అవుతుంది కాబట్టి ఇట్టి విషయం దృష్టిలో ఉంచుకొని ఇలాంటి చర్యలకు పాల్పడకూడదు అని అన్నారు. ఈ సందర్భంలో టంగటూర్ లో రవీందర్ అనే వ్యక్తికి



జరిగిన మోసం గురించి వివరిస్తూ రవి తన కుటుంబాన్ని కోల్పోవాల్సి వచ్చిందని అన్నారు. కాబట్టి ప్రజలు గమనించాల్సిందేంటి అంటే ఆన్లైన్ లో డబ్బులు పెట్టడం ఎక్కువ వడ్డీ వస్తుందని ఆశపడటం వలన ఇలాంటి మోసాలు జరుగుతాయి కాబట్టి ఎవరు కూడా అధిక వడ్డీ ఆశలతో డబ్బులు ఇవ్వడం కానీ తీసుకోవడం కానీ చేయకూడదని అన్నారు.

# సంగారెడ్డి జిల్లాకు మూడు కార్పొరేషన్ చైర్మన్ పదవులు

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లాకు మూడు కార్పొరేషన్ పదవులు దక్కాయి ముఖ్యంగా రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ చైర్మన్ గా సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సతీమణి టీ నిర్మల జగ్గారెడ్డి, అలాగే చూసినట్టుంది ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గా పటాన్చెరు చెందిన ఎం ఏ ఫయీం, అలాగే ఇంకో పదవి చిత్ర పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ గా జయరాబాద్ కు చెందిన గిరిధర్ రెడ్డి నియమితులయ్యారు. సంగారెడ్డి జిల్లాకు మూడు చైర్మన్ పదవులు దక్కడంతో పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# సంగారెడ్డి జిల్లా కంది మండలంలో సిసి రోడ్లకు పగుళ్లు

సంగారెడ్డి జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి కంది మండలంలోని శివ సాయి కాలంలో ఉపాధి హామీ నిధులు రూ. 35 లక్షలతో నాలుగు నెలల క్రితం సిసి రోడ్డు రహదారులు వేశారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపం వల్ల నాణ్యత ప్రమాణాలు కొరబడ్డాయి దాంతో ఏళ్లపాటు మన్నికగా ఉండవలసిన సిసి రోడ్లు వేసిన కొన్ని నెలలకి పగుళ్లు ఏర్పడ తున్నాయి. అధిక రాతి పొడి వినియోగం అంచులకు మట్టి పోయకపోవడం సరిగ్గా కూలింగ్ చేయక ఇలా పగలు ఏర్పడతాయి స్థానికులు ఈ రోడ్డుపై భిన్నభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి రోడ్లు వేసే కన్నా మట్టి రోడ్డు మంచిగా వేసుకుంటే బాగుండునని గ్రామంలోని పలువురు వ్యక్తం చేస్తున్నారు.



# చికెన్, మటన్ తినే వారికి అలర్ట్



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు )చికెన్, మటన్ తినే వారికి అలర్ట్ ఇండియన్ కౌన్సిల్ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్, ఐక్యరాజ్య సమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ ఇటీవల చేసిన సంయుక్త అధ్యయనంలో షాకింగ్ విషయాలు వెల్లడయ్యాయి. కోళ్లు, మేకలు, రొయ్యలు, చేపల పెంపకంలో యాంటీ బయాటిక్స్ వాడకం పెరిగినట్లు గుర్తించారు. దేశంలో 10 రాష్ట్రాల నుంచి శాంపిళ్లను వారు సేకరించారు. కోళ్లలోనే ఎక్కువ శాతం యాంటీ బయాటిక్స్ రెసిస్టెన్స్ ఉన్నట్లు పరిశోధనల్లో తేలింది.

# హెచ్ ఎస్ సి యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకున్న దేవి లక్ష్మీ నర్సయ్యకు ఆత్మీయ సత్కారం.

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు )ఇటీవల హైదరాబాదులోని హెచ్ ఎస్ సి యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకున్న సామాజికవేత్త, మాజీ పోలీస్ కానిస్టేబుల్ దేవి లక్ష్మీ నరసయ్య కు ఆత్మీయ సత్కారం చేశారు. ఈ మేరకు పాలకుర్తి మండలం ఎలకలపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ చిలుమల నాగరాజు, స్వప్న ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.వారు మాట్లాడుతూ.. తెలంగాణ కోసం తాను ఎంతో కష్టపడి కలలు కని సాధించుకున్న పోలీసు ఉద్యోగాన్ని సైతం తృణప్రాయంగా వదులుకున్న దేవి లక్ష్మీ నరసయ్య ను ఎన్ని సత్కారాలు చేసిన తక్కువేనని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పోలీసు ఉద్యోగాన్ని సైతం త్యాగం చేసిన గొప్ప త్యాగధనుడు దేవి లక్ష్మీ నరసయ్యకు అవార్డు రావడం సంతోషంగా ఉందని మళ్లీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యోగం రావాలని ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యోగం పోగొట్టుకున్న దేవీ లక్ష్మీ నరసయ్యను ఈ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదుకోవాలని తన కుటుంబాన్ని పోషణకు ఉద్యోగం మళ్ళీ ఇవ్వాలని లేదా ఏదైనా ఉ



పాధి చూపించి తెలంగాణ కోసం త్యాగం చేసిన దేవీ లక్ష్మీ గౌరవించాలని ఉద్యమకారుడుగా గుర్తించి గౌరవించాలని అన్నారు.. పాపం దేవి లక్ష్మీ నరసయ్య పేదవారికి సేవ చేస్తున్నాడని తన సంపాదించే సంపాదనలో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస-్తున్నాడని తన భార్యా పిల్లలు కూడా తెలంగాణ వచ్చిన సంతోషంలో ఉండాలంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు బండారి రాజమల్లు, సిరిపురం రమేష్, నరసయ్య, డైరీ ఋషి, మంచి కట్ల చంద్రయ్య, పంచకర్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలు కళ్లముందు ఎల్లుతున్న రైతులను కనికరించని అధికారులు

వాస్తవ తెలంగాణ రాయపోల్:- సిద్దిపేట జిల్లా రాయాపోల్ మండల మరియు తూప్రాన్ మండలాలకు సంబంధిత గ్రామాల రైతులకు భూగర్భ జలాలు అడుగంటి, చెరువులో నీళ్ళు లేక కాళేశ్వరం ప్రా-జెక్టు సంబంధిత కొండపోచమ్మ రిజర్వాయర్ నుండి వచ్చే రామయం పెట్ కెనాల్ నుండి కిష్టపూర్ కెనాల్ కి సంబంధిత రైతుల అవేదన ఇలా ఉంది. కిష్టాపూర్ కెనాల్ కి సంబంధించి పనులు అసంపూర్తిగా ఉండటం వల్ల వివిధ గ్రామాల రైతులు %ూా జు% చంద్రప్రకాష్ మరియు %ణ జు% జీవన్ సార్లను కలువగ మొదట్లో వారు కెనాల్ పనులు అసంపూర్తిగా ఉన్నందున కెనాల్ గుండా నీటిని వదులరాదు,అని రైతుకు చెప్పగా, రైతులు కళ్లముందు గోదావరి నీళు ్ళ పారుతున్న ఏమి చేయలేమా అనే సంకల్పంతో స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడీ నీ కలువగా వారు రైతులకు మొండిచేయి చూయించరు అన్నారు. దిక్కు తోచని స్థితిలో రైతులు ముందుకు వచ్చి తమ సొంతంగా 6 నుండి 7 లక్షల వరకి కెనాల్



మరమ్మతులకు వెచ్చించి దాదాపు 3 నుండి 5 కిలోమీటర్ల మేరకు మరమ-్మత్తులు జరుపుకున్నారు. కాగా ప్రస్తుతం నీళ్ళు వదులుటకు వెంకట్రావు పెట్ కెనాల్ కి సంబందించిన %ూా జు%



మరియు కిష్టపోర్ కెనాల్ కి సంబందించిన %ూా జు% చంద్రప్రకాష్ గారు రైతుల పంట పొలాలకు నీళ్ళు వదలక వారికి తీరని అన్యాయం చేశారని తెల్పారు. కెనాల్ కి పెట్టిన 6 లక్షల తో సహా కొన్ని వేల ఎకరాల పంటలకు తీరని అన్యాయం చేశారని నిరసన తెల్పారు. వారూ ఈ నిరసనకు సానుకూలంగా స్పందించక పోతే రైతులు ధర్నాలు, రాస్తా రోకో చేసి , రైతులు అంతా రోడెక్కల్సి వస్తుందని నిరసన వేదికగా హెచ్చరించారు. దీన్ని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చెయ్యాలని వీరణగార్ శివారులో కీష్టపూర్ కెనాల్ దగ్గర తమ అవేదన వ్యక్తం చేశారు. ఈ కిష్టపూరు కెనాల్ కి సంబంధించిన గ్రామాలు అయినటువంటి వీరారెడ్డి పల్లి, వడ్డేపల్లి,దొడ్లపాల్లి, కోనాయ పల్లి పి. బి, మల్క పూర్, గ్రామస్థులు నిరసనలో పాల్గొన్నారు.

# బిజెపి వ్యతిరేకంగా విధానాలకు మహిళలు పోరాడాలి

కూసుమంచి వాస్తవ తెలంగాణ: ప్రెస్ నోట్ తిరుమలాయపాలెం మండలం బిజెపి పాసిస్ట్ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా మహిళలు పోరాడాలి పి ఓ డబ్ల్యు రాష్ట్ర కోశాధికారి టీ ఝాన్సీ లక్ష్మి పిలుపు దేశంలో మునుపె న్నాడు లేని విధంగా బిజెపి కేంద్ర ప్రభుత్వ పాలనలో పాసిస్ట్ మతోన్మాద విధానాలు పెరిగిపోయి అమాయక ప్రజలు బల వుతున్నారని, మహిళలు చైతన్యతంగా పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యూ )రాష్ట్ర కోశాధికారి టీ ఝాన్సీ లక్ష్మి పిలుపునిచ్చారు. సోమవారం తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సభను శ్రామిక మహిళలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనులు నిర్వహిస్తున్న పని ప్రదేశంలో సభను నిర్వహించారు. టీ ఝాన్సీ లక్ష్మి ముఖ్య వక్తగా హాజరై ప్రసంగిస్తూ,మోడీ 2016 సంవత్సరం నుండి "బేటీ బచావో, బేటీ పడావో" నినాదం చేపట్టారన్నారు . నిర్భర భారత్, వికసిత భారత్, అచ్చేదిన్ లాంటి నినాదాలు చూస్తే చాలా అద్భుతంగా అనిపిస్తాయన్నారు . కానీ విద్య, ఉపాధి, వేతనాలలో ఇలా అడుగడుగునా అన్నింటిలో స్త్రీలు వివక్ష నెదుర్కుంటూనే ఉన్నారన్నారు . మహిళా సంక్షేమం కోసం చట్టాలు ఎన్ని చేసినా దేశంలో రాష్ట్రంలో మహిళలు దాడులకూ, హత్యలకూ బలవుతూనే వున్నారన్నారు . భారతదేశ మహిళల్లో 70 శాతం మంది ఏదో ఒక హింసకు గురవు- తున్నారని ఒక సర్వే తేల్చి చెప్పిందన్నారు . ప్రపంచంలో అత్యధికంగా బాల్య వివాహాలు జరుగుతున్న దేశాలలో మన దేశం మూడో స్థానంలో ఉందన్నారు . అంతేకాదు ప్రపంచ ఆహార ఉత్పత్తిలో మహిళలు 50% నుండి 80% వరకు భాగస్వాములవుతున్నారు. కానీ వీరు 10% కంటే తక్కువ భూమి కలిగి ఉన్నారన్నారు .2023 యుఎన్ ప్రకారం 70% మందిగా ఉన్న మహిళల్లో 40% మంది పేద కుటుంబాలకు చెందిన వారేనన్నారు . పౌష్టికాహార లోపంతో వున్న ప్రతి ముగ్గురిలో ఒకరు భారతీయులే నన్నారు . ఆకలితో అలమటించే అన్నార్తుల జాబితాలో మనదేశం 111వ స్థానం దక్కించుకుంది. గత రెండు సంవత్సరాల కాలంలో ఒక్క శాతంగా ఉన్న బడాబాబుల ఆదాయం 30% పెరిగిందన్నారు . పేదల, శ్రమ- జీవుల ఆదాయం మాత్రం ఒక్క శాతానికి పడిపోయిందన్నారు . ఇది కాకులను కొట్టి గద్దలకు పెట్టిన చందంగా ఉందన్నారు . బీజేపీ ప్రభుత్వ హయాంలో అన్ని రకాల ధరలు ఎప్పుడూ లేనంతగా 30% నుండి 50%కు పెరిగాయన్నారు . దేశంలో మహిళలు, వివిధ వర్గాల, వృత్తుల ప్రజలు సమస్యల సుడిగుండంలో ఉంటే వికసిత భారత్, అచ్చేదిన్ అంటున్నారన్నారు . మోడీ, పేదరికం, కరువుకు గురయ్యే ప్రజలు కేవలం 5% మాత్రమే పేదరికంలో ఉన్నారని ఆయన పాలనకు కితాబిచ్చుకుంటున్నారన్నారు. బీజేపీ అనుసరిస్తున్న అప్రజాస్వామిక, కార్పోరేట్ శక్తులకు కొమ్ముగాస్తున్న విధానాలను గురించి ప్రజానీకం ఆలోచించకుండా, ప్రశ్నించకుండా అయోధ్య రామాలయాన్ని ఉపయోగించుకుంటున్నాడన్నారు . చిత్తం శివుడి మీద భక్తి చెప్పుల మీదన్న చందంగా ఉందన్నారు . బాలరాముడి




ప్రాణ ప్రతిష్టపై నిష్టకంటే మోడీ మళ్ళీ అధిష్టాన ప్రతిష్టే, అధికార పీఠమెక్కే ప్రయత్నమే అయోధ్య ఆంతర్యంఅని అన్నారు . అన్నదమ్ముల్లా కలిసుండే ప్రజల్లో కలహాలు సృష్టిస్తోంది బీజేపీ ప్రభుత్వమన్నారు . మతం అనే మత్తు మందు వ్యాప్తి చేసి దేశ ప్రజానీకాన్ని మాయ చేస్తున్నారన్నారు . యువతరం మెదళ్ళలో విషబీజాలు నాటుతున్నారనారు .రామరాజ్యమంటూ హిందువులను రెచ్చగొడుతున్నారన్నారు. మనుధర్మ రాజ్యాంగాన్ని తేవటానికి సర్వ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు . ప్రశ్నించే గొంతులను నొక్కి వేస్తున్నారన్నారు . దేశ ద్రోహులంటూ జైళ్ళల్లో నిర్బంధిస్తున్నారనారు . ప్రభుత్వం మేధావులపై, జర్నలిస్టులపై దాడులకు పూనుకున్న ఘటనలు ఎక్కువవుతున్నాయనారు . మహిళా రచయితలపై, ప్రజాస్వామికవాదులపై, సామాజిక కార్యకర్తలపై ఆర్ఎస్ఎస్ అనుచరగణం ట్రోలింగ్ చేస్తున్నారనారు. గత సంవత్సరం రైతాంగం చేసిన ఉద్యమానికి తలొగ్గిన మోడీ మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తానని మాట తప్పాడన్నారు . దీనితో రైతాంగం మలిదశ ఉ ద్యమానికి సిద్ధమయిందన్నారు . ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ )పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి సరోజిని ప్రసంగిస్తూ, మోడీ మొండి వైఖరి అవలంబిస్తూ, దేశానికి అన్నం పెట్టే అన్నదాతలపై లాఠీ, తూటాలను ప్రయోగిస్తున్నారనారు . రామరాజ్యమంటే ఇదేనానీ,రైతులేనిదే రాజ్యం లేదన్నారన్నారు . మోడీ రోటీ- బాటీ తినాలంటే అంబానీ, ఆదానీ కరెన్సీతో కడుపునిండదన్నారు. ఊరూరా మీరు పంపిణీ చేసే అక్షింతలు రైతన్నల కష్టార్జితమేనన్నారు. బీజేపీ ప్రభుత్వం రాముడి పేరుతో రాజకీయ కుయుక్తులతో లబ్ధిపొందాలని చూస్తున్న విధానాన్ని ప్రజలందరూ గమనించాలన్నారు . మతోన్మాదంతో ప్రజలను విభజించి, పాలించే దర్మార్గపు నీతిని ఎండగట్టాలన్నారు . మోడీ ప్రభుత్వమనుసరించే మతోన్మాద, ఫాసిస్టు చర్యలకు వ్యతిరేకంగా పోరాడుదామన్నారు . మన హక్కులనూ, లౌకిక ప్రజాస్వామ్యాన్నీ కాపాడుకొందామని ఆమె అన్నారు. ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాలేరు డివిజన్ నాయకులు తిమ్మిడి హనుమంతరావు, పార్టీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, మండల నాయకులు ఎన్నబోయిన శ్రీనివాసరావు, అంగిరేకుల పిచ్చయ్య, గుజ్జ పుల్లయ్య, పులిపలుపుల వెంకటమ్మ, ఉమా. స- నీత.తదితరులు పాల్గొన్నారు

# భగత్ సింగ్ స్ఫూర్తితో మోడీ ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమం

కూసుమంచి వాస్తవ తెలంగాణ : భగత్ సింగ్ స్ఫూర్తితో మోడీ ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిదాం. గ్రామ గ్రామాన భగత్ సింగ్ వర్ధంతి సభలు జరపండి యువతరానికి పిలుపునిస్తున్న (పివైఎల్) జిల్లా కార్యదర్శి గొర్రెపాటి రమేష్బ చ్చోడు లో పోస్టర్లు అవిష్కరన చేస్తూ మాట్లాడుతున్న (పివైఎల్) ఖమ్మం జిల్లా కార్యదర్శి గొర్రెపాటి రమేష్ యువతకు నష్టదాయకంగా ఉన్న బెల్టు షాపులను గ్రామాలలో నిషేధించాలి గొర్రెపాటి రమేష్ భగత్ సింగ్ 93 వ వర్ధంతి సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ప్రగతి శీల యువజన సంఘం %ఙూ% రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ రోజు తిరుమలాయపాలెం మండలం బచ్చొడు లో పొస్టర్లు అవిష్కరన చేయటం జరిగింది ఈ సందర్భంగా ప్రగతి శీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి గొర్రెపాటి రమేష్ పాల్గొని మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు బ్రిటిష్ సా- మ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, భారతదేశ విముక్తి కోసం, స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం తమ విలువైన ప్రాణాలను భారత జాతికి అంకితం చేశారని, ఉరితాడును ముద్దాడి అమరులయ్యారని భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో యువత యువజన పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో రోజు- రోజుకీ మతోన్మాదం, ఫాసిజ%శీ% పెరుగుతుందనీ. కేంద్ర, ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇవ్వక య- ువత పెడదారి పడుతున్నారన్నారు. గ్రామాలలో బెల్ట్ షాపులు విపరీతంగా పెరిగిపోయాయని అంగడిలో సరుకులగా మద్యం ఏరులై పారుతోంది అని దీని ద్వారా యువత కు నష్టం జరుగుతున్నదని




యువతను చెడు వ్యసనాలకు మళ్ళించే వైపు బెల్టు షాపులు ఉ న్నాయని తక్షణమే గ్రామాలలో ఉన్న బెల్ట్ షాపులను ఎత్తివేయాలని, యువతను కాపాడాలని, సమానత్వం, సమసమాజకోసం జరుగుతున్న పోరాటంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడిదారీ విధానానికి, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం దోపిడీ, పీడన లేని నూతన వ్యవస్థ కోసం యువతీ యువకులు తిరుగుబాటుకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు దరమల్లా శంకర్, నందిపాటి ఉపేందర్, గొర్రెపాటి భగత్ సింగ్, సురేష్ పార్టీ వీరబాబు శ్రీకాంత్ హుస్సేన్ నందిపాటి మహేష్ అశోక్,కిరణ్, రమేష్,సంపత్ తదితరులు పాల్గొన్నారు

# మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపుదాము




కూసుమంచి వాస్తవ తెలంగాణ: మతోన్మాద బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం. పి డి ఎస్ యు, పి వై ఎల్ భగత్ సింగ్ 93వ వర్ధంతి సభల పోస్టర్ ఆవిష్కరణ. విద్యార్థి, నిరుద్యోగులను విస్మరించిన బిజెపి అభ్యర్థులను నిలదీద్దాం. నామాల ఆజాద్, ఎన్ వి రాకేష్. నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యార్థి యువజన వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ మతవిద్వేషాలు రెచ్చగొడుతూ చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడాలని పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ ఆజాద్ పి వై ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి రాకేష్ లు పిలుపునిచ్చారు. స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి సభల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పరిపాలించిన బిజెపి ప్రభుత్వం నేడు మరొకసారి అవకాశం ఇవ్వమని మోడీ గారు అడుగుతున్న నేపథ్యంలో వారు యువతకు, విద్యార్థికి ఇచ్చిన హామీలు అమలులో వివరిస్తూ ఓట్లు అభ్యర్థించాలన్నారు. తెలంగాణ, ఆంధ్ర విభజన హామీల అమలులో భాగంగా ఐఐఎం, ఐఐటీలను, కేంద్రీయ విద్యాలయాలను ఏర్పాటు ఎందుకు చేయలేదు? సమాధానం చెప్పాలన్నారు. నిరుద్యోగ య- ువతకు రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఎంతవరకు అమలు చేశారో యువతకు వివరించాలన్నారు. విదేశాల్లో దాగివున్న నల్లధనాన్ని దేశానికి తీసుకువచ్చి ప్రతి ఒక్కరి బ్యాంక్ అకౌంట్లో డబ్బులు వేసా- ్తమన్న హామీ ఎంతమందికి వేశారో చెప్పాలన్నారు. ఇవి ఏమీ చెప్పకుండా విద్యారంగాన్ని విధ్వంసం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యా కాషాయీకరణ చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. విద్యాసంస్థలలో ఖాళీగా ఉన్న అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులను ఎందుకు భర్తీ చేయట్లేదని వారు ప్రశ్నించారు. విశ్వవిద్యాలయాలలో కులం మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతూ లబ్ధి పొంది నేడు దేశవ్యాప్తంగా వారు చేసిన అభివృద్ధి పేరుతో కాకుండా అయోధ్య పేరుతో మతం పేరుతో విద్వేష రాజకీయాలు చేసే నరేంద్ర మోడీ కుట్రలను ప్రజలు తిరస్కరించాలన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లా స్ఫూర్తితో మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడం కోసం మార్చ్ 23న 93వ వర్ధంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా విద్యార్థి, యువతను చైతన్యవంతం చేసే దిశగా సభలు సమావేశాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, వి వెంకటేష్, పి వై ఎల్ జిల్లా ఉ పాధ్యక్షులు మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శులు భారత్, సురేష్, పి డి ఎస్ యు, పి వై ఎల్ జిల్లా నాయకులు వెంకటేష్, సతీష్, కరుణ్, పృధ్వి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా షి టీమ్ పోలీసు అధ్వర్యంలో ఆకతాయిలకు కౌన్సిలింగ్

సూర్యాపేట టౌన్,మార్చ్18( వాస్తవ తెలంగాణ న్యూస్) : జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు జిల్లా కేంద్రం విద్యానగర్ 60 ఫీట్ల రోడ్డు నందు స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన షి టీమ్ పోలీసు సిబ్బంది. విద్యాసంస్థలు ఉన్న ప్రాంతంలో ద్విచక్రవాహనాలు పెద్ద శబ్దాలతో, వేగంగా, అస్తవ్యస్తంగా నడుపుతూ విద్యార్థులకు, ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తున్న ఆకతాయి యువతను పోలీసు అధీనంలోకి తీసుకుని వారికి సోమవారం షి టీమ్ కార్యాలయం నందు ఎస్ఐ ప్రవీణ్ కౌన్సిలింగ్ ఇచ్చారు.యువత మంచి ప్రవర్తన కలిగి భవిష్యత్తు పై దృష్టి పెట్టాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఇతరులను ,విద్యార్థిని లను ఇబ్బందులకు గురి చేస్తే ఆకతాయిలపై ఈవ్ టీజింగ్ సెక్షన్ ల క్రింద కేసులు నమోదు చేస్తాం అని షి టీమ్ ఎస్ ఐ తెలిపారు.




# పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం జయప్రదం చేయగలరు



ఖమ్మం వాస్తవ తెలంగాణ: శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర కళ్యాణ మహోత్సవం ను జయప్రదం చేయండి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బోడెపూడి విఠల్ రావు ఈనెల 19 నుండి 22వ తారీకు వరకు జరుగు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర కళ్యాణ మహోత్సవ కార్యక్రమమును మరియు ఈ సందర్భంగా జరుగు జాతర కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కొండాయిగూడెం కొమ్మినేపల్లి పండితాపురం భక్త బృందం పిలుపునిచ్చారు. ఈనెల 19 నుండి 22 వరకు పండితాపురం గ్రామంలో శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం, సందర్భంగా దేవాలయ అలంకరణ కార్యక్రమాలు, మరియు జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం నీటి వనరులు, వాహనాల పార్కింగ్ స్థలము, వివిధ రకాల షాపులకు స్థల కేటాయింపు ను భక్త బృందం తో పాటు మల్లి బాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బోడెపూడి విఠల్ రావు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ పాత్రికేయులతో మాట్లాడుతూ కొన్ని తరాల నుండి అనాదిగా ఈ గ్రామంలో శ్రీ పా- ర్వతి సమేత రామలింగేశ్వర కళ్యాణం జరుపబడుతూ ఉందని, జాతర కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతుందని, గతంలో తాళ్ల తిరునాళ్ల గా ప్రసిద్ధి పొందిందని ఈ కార్యక్రమంలో ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం మహబూబాబాద్, నల్గొండ, వరంగల్లు జిల్లాల నుండి భారీ ఎత్తున భక్తులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమం లో కొండాయిగూడెం మత్స్య శాఖ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ బానోతు నరసింహ నాయక్,మేకపోతులమహేష్, చల్ల మల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, బండి ఉపేందర్, తొండల ముత్తయ్య, బండి లక్ష్మీనర్సు,జలగం శ్రీను, చల్ల వెంకన్న,సాంబశివరావు బండి నాగరాజు, బొమ్మగాని పిచ్చయ్య బద్దల శేఖర్,తదితరులు పాల్గొన్నారు

# ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ప్రారంభమైన ఎన్ఎస్ఎస్ వేసవికాలం ప్రత్యేక శిబిరం

ఆర్మూర్ మార్చ్ 18 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి వేణుగోపాలస్వామి ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ (జాతీయ సేవా పథకం ) యూనిట్- %×% ఆఫీసర్ బి వెంకటేశ్వర్లు గోవింద్ పెట్ గ్రామంలో,యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ పి.యాదగిరి ఫతేపూర్ గ్రామంలో మరియు యూనిట్ 3 ప్రోగ్రాం ఆఫీసర్ అనిత పవర్ పిప్రి గ్రామంలో ... మూడు గ్రామాలలో మూడు జాతీయ సేవా పథకాల యూనిట్ల"వేసవికాలం ప్రత్యేక శిబిరాన్ని" ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉ ద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి వేణుగోపాలస్వామి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ సేవా పథకం అనేది చాలా అత్యుత్తమమైన కార్యక్రమమని సమాజంలో బాధ్యత కలిగిన పౌరులుగా తయారు కావడానికి ఇది ఒక గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. అకాడమిక్ కోఆర్డినేటర్ ఏ రాజేష్ కుమార్ మాట్లాడుతూ "మానవసేవే మాధవసేవ" అనే సూక్తితో పౌరులు సమాజంలో మెలగాలని ప్రతి ఒక్కరు సేవా భావ స్ఫూర్తిని కలిగి ఉండాలని పేర్కొన్నారు మూడు గ్రామాలలో నిర్వహించబడుతున్న జాతీయ సేవా




పథకం యూనిట్ల వాలంటీర్స్ అందరూ సేవాస్ఫూర్తితో మెలగాలని తద్వారా కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని వక్తలు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు మరియు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గిరిజన అభివృద్ధి కొరకు ఖమ్మంలో ఐటిడిఎ వెంటనే ఏర్పాటు చేయాలి.

20న హైదరాబాదులో జరుగు గిరిజన గర్జన సభను జయప్రదం చేయండి .గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం కూసుమంచి:-18-3-2024, జిల్లా గిరిజనుల అభివృద్ధి కొరకు సంక్షేమం అభివృద్ధి ఉపాధి విద్యా వైద్యం గిరిజనకు అందుబాటులో రావటం కోసం వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఐటీడీఏ ను ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సోమవారం గిరిజన సంఘం పాలేరు నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం మూడు గన్యా నాయక్ అధ్యక్షతన కూసుమంచిలో జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఐటీడీఏ ఏర్పాటు చేస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చారని హామీ అమలుకు వెంటనే ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. తెలంగాణ సాయిధ రైతుగా పోరాటయోధుడు జాటోత్ ఠాను నాయక్ 74వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గిరిజన హక్కుల గర్జన సభ జరుగుతుందని. గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం గిరిజన హక్కులను కాలరాసే చర్యలకు పాల్పడుతుందని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడిస్తేనే గిరిజన హక్కులకు మనుగడ ఉంటుందని ఆయన తెలిపారు. తండాల అభివృద్ధికి ప్రత్యేక అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు .గిరిజన బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ



చేయాలని కోరారు. కూసుమంచి మండల కేంద్రంలో గిరిజన సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం పూనుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా నాయకులు బానోతు బాలాజీ, భూక్యా కృష్ణ, హలావత్ బాసు నాయక్, భూక్యా నాగేశ్వరావు భాను శ్రీను, బోడా మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ ఆత్మీయ సమ్మేళనం




సూర్యాపేట టౌన్, సోమవారం18( వాస్తవ తెలంగాణ న్యూస్ ) : స్థానిక 5 వ వార్డు సూర్యాపేట పట్టణ%శీ%, శాంతినగర్ బేతెస్థ మినిస్ట్రీస్ క్యాంపస్ నందు సూర్యాపేట పట్టణ మరియు నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ మరియు జిల్లా పాస్టర్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ముఖ్య ప్రసంగికులు పాస్టర్ సి. హెచ్. డేవిడ్ బాపట్ల యేసు క్రీస్తూ ప్రేమ, క్షమాపణ గూర్చి దైవ సేవకులను పురికొల్పినారు.దైవజనులు అందరు కలిసి జిల్లా అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ కరుణ శ్రీ లను ఘనంగా సత్కరించారు. సూర్యాపేట పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రేవ.ఇంజమూరి గాబ్రియేల్ ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ మరియు నియోజకవర్గ జిల్లా పాస్టర్ నాయకులు శుభములు తెలిపారు ఈ కార్యక్రమములో రెవ.డాక్టర్ జాన్ మార్క్, రెవ డాక్టర్ అజర్య, జే. డేవిడ్ నాయక్, పాస్టర్ ఇరుగు సంసోన్, డేవిడ్ బొందుగుల హైదరాబాద్,రెవ రెమిడాల రూబెన్, డాక్టర్ జి శంతయ్య,బి.ప్రశాంత్, డి.లాకు నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు జలగం జెమ్స్, జోయల్, చివ్వేంల అధ్యక్షులు గుగులోత్ బాలాజీ నాయక్, రెవ.పంది మార్క్, జి బాబురావు,రూరల్ అధ్యక్షులు ఎల్క ప్రభాకర్, బొక్క ఏలీయా రాజు, ఎర్పుల క్రిస్టోఫర్, బి.జాన్ పాల్,దారావత్ శాంసన్ నాయక్ , శాగ జాకబ్ తదితరులు పాల్గొన్నారు

# యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

ఖమ్మం వాస్తవ తెలంగాణ: యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుణ్ణి కోరుకున్నారు



# శరీర దారుఢ్యానికి కరాటే శిక్షణ అవసరం: జి.విఠల్

**కరాటేలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బెల్టుల ప్రదానం**

ఎల్బీనగర్,మార్చ్ 18 వాస్తవ తెలంగాణ న్యూస్ :మానసిక ప్రశాంతతకు, శరీర ధారోడ్యానికి కరాటే శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని యొద్ద గోజురియో స్పోర్ట్స్ కరాటే డు ఆర్గనైజేషన్ ఇండియా గ్రాండ్ మాస్టర్ జి.విఠల్ అన్నారు. యొద్ద గోజురియో స్పోర్ట్స్ కరాటే డు ఆర్గనైజేషన్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్కేపురం డివిజన్ పరిధిలోని దిల్ సుఖ్ నగర్ పబ్లిక్ స్కూల్ లో కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్టుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జి.విఠల్ హాజరై విద్యార్థులకు బెల్టుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చిన్ననాటి నుండే చదువుతో పాటు స్పోర్ట్స్ రంగంలో ప్రతిభ కనపర్చాలని సూచించారు. కరాటే శిక్షణ పొందిన వారికి స్పోర్ట్స్ కోటలో ప్రభుత్వ ఉద్యోగాలను కూడా సాధించవచ్చనని తెలిపారు. కరాటే శిక్షణ ఆత్మరక్షణతో పాటు మానసిక, శరీర



దారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. కరాటేలో ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు మాస్టర్లతో కలిసి జి.విఠల్ బెల్టులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అధ్యక్షుడు రాధేశ్యాం తివారి, ప్రధాన కార్యదర్శి ఎం.రఘుకుమార్, రాజేశ్వర్, మాస్టర్లు రవిచంద్రారెడ్డి, కిరణ్, అధిక సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ మంత్రి నివాసంలో కాంగ్రెస్ నేతలు సమీక్ష

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్: జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహా అధికార నివాసం నందు జరిగింది.ఈ సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్, ఖేఢ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి,ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మ క్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంత రావు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఏనుగు రవీందర్ రెడ్డి గారు, జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చంద్ర శేఖర్ గారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పాల్గొన్నారు.



# బీరప్ప జాతర మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఖేఢ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో శంకరంపేట్ (%ూ%) మండలం ఆరేపల్లి గ్రామంలో నిర్వహించిన బీరప్ప మరియు కామరథుల కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మహారెడ్డి మరియు జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ గ వీరు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు వీరితో పాటు మండల ఎంపీపీ జంగం శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మురళి పంతులు, గొల్ల కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గంగారం, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్, గొల్ల కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు నల్గొండ, వైస్ ఎంపీపీ రమేష్, మండల కో ఆప్షన్ సభ్యులు యాడుల్, ఎంపీటీసీ దత్తు మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రాములు, మాజీ సర్పంచులు నరేష్, ప్రకాష్, శంకర్ రావు, శంకర్ గౌడ్, విట్టల్ గౌడ్, రవీందర్, పిఏసిఎస్ చైర్మన్



సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ అంజయ్య, నాయకులు మాణిక్ రెడ్డి, వెంకట్ రెడ్డి,శంకరయ్య, మాజీ సర్పంచ్ రాములు,మహిపాల్, బక్క రెడ్డి, విటల్, గణేష్ నాయక్, శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షులు దుర్గేష్, యువ నాయకులు వంశీ, సాయిలు, దేవేందర్, కాజా, గొల్ల కురుమ సంఘం నాయకులు బీరప్ప, మల్లయ్య, భీమ్రావు, నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా



**నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య**

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ : రామన్నపేట మండలం లో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశనాకి ముఖ్యఅతిథిగా నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై మాట్లాడారు .రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన దగ్గర నుండి నేటి వరకు పరిపాలన ను గాలికి వదిలేసి ప్రజలను ఇబ్బందులు గురిచేస్తున్నారు,రైతులకు ఇంతవరకు రైతుబందు డబ్బులు ఇంత వరకు వారి అకౌంట్స్ లో జమ చేయలేదు,మన పార్టీ నాయకులను గ్రామాల్లో అక్రమ కేసుల్లో ఇరికించి పోలీసులు ఇబ్బంది పెడుతున్నారు ,అటువంటి కేసులకు ఎవరు కూడా బయపడ వద్దు, తప్పుడు కేసులను పెడుతున్న వారి పై పార్టీ లీగల్ సెల్ ద్వారా న్యాయ పోరాటం చేద్దాం,రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని సమిష్టి కృషితో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నబోయిన జ్యోతి బలరాం సింగిల్విండో చైర్మన్ నంద్యాల భూషణ్ రెడ్డి టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం ఎంపీటీసీలు గొరిగి నర్సింహా వేమవరం సుధీర్ బాబు దోమల సతీష్ గాదే పారిజాత ఎండి ఆమీర్ నాయకులు బందెల రాములు కంభంపాటి శ్రీనివాస్ బొక్క మాధవరెడ్డి నీళ్ల దయాకర్ సాల్వీర్ అశోక్ బత్తుల వెంకటేశం పున్న వెంకటేశం అప్పం లక్ష్మీనరసింహ కోళ్ల స్వామి బంజర యాదయ్య కోనూరు ముత్తయ్య ఎండి ఇనాయత్ జాడ సంతోష్ మిర్యాల మల్లేశం బొడ్డుఅల్లయ్య సల్ల సత్య ప్రకాష్ బత్తిని మహేష్ ముక్కామల నరేందర్ కోళ్ల కిషన్ ఆవుల నరేందర్ నోముల శంకర్ ఆవుల శ్రీధర్ జాల అమరేందర్ రెడ్డిబండ శ్రీనివాస్ రెడ్డి పున్న వెంకటేశం గర్దాస్ విక్రమ్ వరకల మొగులయ్య బొల్లం సతీష్ గంగుల రాఘవరెడ్డి గుండాల రాంబాబు బత్తిని శీను జడల శాంతి చెరుకు ఉపేందర్ ఎండి ఆరిఫ్ బొజ్జ కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాబోయే కొత్త జంటను ఆశీర్వదించిన ఖేఢ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నాగల్గిద్ద మండలం ఎనాక్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ అంజిరెడ్డి కూతురి ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొని కాబోయే నూతన వధూవ-రులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమానికి హాజరై నూతన వధూవ-రులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పండరి అబ్బెంద మాజీ సర్పంచ్ సుదర్శన్ పాటిల్, నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మండలం నాగపూర్ కి చెందిన జగన్నాథ్ పాటిల్ కూతురల నూతన వస్త్రధారణ వేడుకల్లో పాల్గొన్న ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదిస్తూ శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాధప్ప,హావప్ప పాటిల్,చేను పాటిల్, సురేష్ పాటిల్, శివకుమార్, సంగమేష్, ప్రశాంత్, బక్షి రామ్,%జూఖఎం% డైరెక్టర్ బస్వారాజ్, మాజీ సర్పంచ్ గంగయస్వామి,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ఉద్యమాలను బలోపేతం చేద్దాం

**మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు పిడమర్తి లింగయ్య సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీలో చేరిక.**
**- కొత్తపల్లి శివకుమార్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి**

సూర్యాపేట టౌన్ మార్చ్ 18(వాస్తవ తెలంగాణ న్యూస్) :మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు మాజీ టిఆర్ఎస్ నాయకుడు పిడమర్తి లింగయ్య ఈరోజు జిల్లా కేంద్రంలోని విక్రమ్ భవన్లో సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ పార్టీలో చేరాడు. వీరికి పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ ఆత్మకూర్(ఎస్) మండలం తుమ్మల పెన్పహాడ్ గ్రామానికి చెందిన పిడమర్తి లింగయ్య చిన్నతనం నుండి జనశక్తి, మారోజు వీరన్న వర్గం తర్వాత కాలంలో ప్రతిఘటనలో పనిచేసి 2009లో టిఆర్ఎస్ లో చేరి తెలంగాణ ఉ ద్యమంలో ముందు భాగాన ఉన్నాడని అన్నారు.తెలంగాణ ఉ ద్యమంలో విద్యార్థులను ఉద్యమంలో మమేకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు, ఐక్య కార్యాచరణ కార్యక్రమాలు చేశాడు అన్నారు.ఆ ఉద్యమ స్ఫూర్తితో ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజా ఉ ద్యమాల ను బలోపేతం చేయాలన్నారు.పార్టీలో చేరిన కామ్రేడ్ పిడమర్తి లింగయ్య మాట్లాడుతు ఈ పది సంవత్సరాల కాలంలో ఉ ద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు ఎలాంటి ప్రాధాన్యతనీయకుండా బైట నుంచి వచ్చిన వరకు ప్రాధాన్యత ఇచ్చి అసలైన ఉద్యమకారులను నిర్లక్ష్యం చేశారు అన్నారు. ఆ




అవమానాలను భరించలేక ఆ పార్టీకి దూరంగా ఉంటూ రాజీనామ చేశాను అన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడటానికి నా మాతృ సంస్థ అయిన విప్లవ పార్టీయే సరియైనది అని గుర్తించి,ఈ జిల్లాలో ప్రజల తరఫున నిత్యం పోరాడుతున్న విప్లవ పార్టీ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ అని గ్రహించి ఇందులో చేరడం జరిగింది అన్నారు. ఈ పార్టీ లైన్ లో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఎస్కె.సయ్యద్,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు లేక ఏఎన్ఎం ల నల్ల బ్యాడ్జీలతో నిరసన

సుధీనం న్యూస్ : పిట్లం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం లు సోమవారం నాడు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఏఎన్ఎంలు మాట్లాడుతూ గత మూడు నెలలుగా జీతాలు రాక సతమతమవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఎన్ఎం ద్వారా విధులు నిర్వహించుకుంటున్న ప్రభుత్వము జీతాలు మాత్రం సమయానికి ఇవ్వకపోవడంతో కుటుంబ భారం ఎక్కువ అవుతుందని ఆవేదనతో మాట్లాడారు. 2007 నుండి 2024 వరకు విధులు నిర్వహిస్తున్న మాకు రెగ్యులర్ చేయకపోవడంపై ప్రభుత్వం స్పందించి రెగ్యులర్ చేయాలని ఆమె కోరారు. 18 సంవత్సరాల నుండి ప్రభుత్వానికి సేవ అందిస్తున్న మాకు గుర్తించాలని అనుకోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ముఖ్యమంత్రి దయ తలచి మాకు రెగ్యులర్ చేయాలని కోరుకుంటున్నారు.ఈ నిరసనలో సుశీల, స్వాతి, ముజాహిదా బేగం,




రాజేశ్వరి, సరిత, సకుని, అంజలి పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లతో తగిన బుద్ధి చెప్పాలి





సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి:కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పేందుకు నారాయణఖేడ్ ప్రజలు సిద్ధంగా ఉ న్నారని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పేర్కొన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ తో కలిసి పెద్ద శంకరంపేటలో పత్రికా సమావేశం నిర్వహించారు.బీబీ పాటిల్ తన 10 సంవత్సరాల పదవి కాలంలో ప్రజలను పట్టించుకోలేదని, తన అధికారాన్ని అడ్డు పెట్టుకుని కంగ్టి మండలంలోని పేద రైతుల భూములను స్వాధీనం చేసుకున్నారని భూపాల్ రెడ్డి విమర్శించారు. బీబీ పాటిల్ నారాయణఖేడ్ ను అభివృద్ధి చేయడం మరిచి ఇక్కడి భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారన్నారు. సురేష్ షెట్కార్ తాను అధికారంలో ఉన్నప్పుడు దేవాలయాల భూములను కూడా వదలకుండా స్వాహ చేశారని ఆరోపించారు.తప్పుడు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, 15వేలకు రైతుబంధు పెంచుతాం అన్న రేవంత్ రెడ్డి నాలుగు ఎకరాల రైతులకు కూడా ఇప్పటి వరకు డబ్బులు వేయలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి పూటకో మాట మార్చుతూ కాలం వెళ్లదీస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ స్కీములనే తమవిగా కాంగ్రెస్ పార్టీ చెబుతోందని, కేసీఆర్ ఇచ్చిన జాబ్ నోటిఫికేషన్లను కూడా తమవిగా చెప్పుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఉద్యమకారుడు, రైతుబిడ్డ గాలి అనిల్ కుమార్ మన ప్రాంత బిడ్డ అని, ఈ ప్రాంత కష్టసుఖాలు, సమస్యలు ఆయనకు తెలుసని పేర్కొన్నారు. సురేష్ షట్కార్, బీబీ పాటిల్ పనితీరు చూసిన నారాయణఖేడ్ ప్రజలు గాలి అనిల్ కుమార్ ఓటు వేసి గెలిపించాలని నిర్ణయానికి వచ్చారని భూపాల్ రెడ్డి స్పష్టం చేశా-రు.జహీరాబాద్ అభ్యర్థిగా తనకు అవకాశం ఇచ్చిన తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ గాలి అనిల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎంపీ పదవి అనుభవించిన సురేష్ షట్కర్, బీబీ పాటిల్ ఈ ప్రాంత అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. నారాయణఖేడ్ అభివృద్ధి బీఆర్ఎస్ హయాంలోనే జరిగిందని అనిల్ కుమార్ స్పష్టం చేశారు. తనకు అవకాశం ఇస్తే నారాయణఖేడ్ ప్రాంతంలో యువతకు ఉపాధి కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరు తనను ఆశీర్వదించాలని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేటకు చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028